www.prajasakti.com

ప్రజాశక్తి

మంత్రి కారుమూరిచే ట్యాబ్‌ల పంపిణీ

ట్యాబ్‌లు అందిస్తున్న కారుమూరి

తణుకురూరల్: రాష్ట్రంలోని విద్యార్థులు బాగా చదువుకోవాలని, అప్పుడే ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో ఉంటుందనే ఆలోచనతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ట్యాబ్‌లను అందిస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి డాక్టర్ కారుమూరి వెంకటనాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని వేల్పూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కారుమూరి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు విద్యారంగాన్ని పటిష్టపరచలేదని విమర్శించారు. విద్యార్థులకు ట్యాబ్‌ల పనితీరును మంత్రి కారుమూరి వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకటప్రసాద్, వీర్రాజు, మంగెన సూర్య, రుద్ర ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

కౌలురైతుకు వ్యవ'సాయమేది'..!

పంటరుణాల మంజూరులో తీవ్ర నిర్లక్ష్యం
పూర్తిస్థాయిలో అందని కౌలుకార్డులు
రబీలోనైనా రుణాలందించేనా
కౌలురైతుల గోడుపట్టని వ్యవసాయాధికారులు
పెట్టుబడుల కోసం నానావస్థలు



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఆరుగాలం కష్టపడి పండించే కౌలురైతులపై ప్రభుత్వానికిగానీ, అధికారులకుగానీ కనికరం లేకుండా పోయింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ సాగులో అత్యధిక మంది కౌలురైతులే ఉన్నారు. అధికారుల లెక్కల ప్రకారం చూసినా రెండు జిల్లాల్లో మూడు లక్షల మంది వరకూ కౌలురైతులున్నారు. జిల్లా వ్యవసాయ సాగులో 75 శాతం వీరే సాగుచేస్తున్నారు. కౌలురైతులందరికీ కౌలుకార్డులు జారీచేసి పంటరుణాలివ్వాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వంగానీ, అధికారులుగానీ అటువైపు ఆలోచన చేయడం లేదు. రెండు జిల్లాల్లోనూ నిర్దేంచుకున్న కౌలుకార్డుల లక్ష్యం కేవలం లక్షా 36 వేలు మాత్రమే. పశ్చిమగోదావరి జిల్లాలో 79 వేలు, ఏలూరు జిల్లాలో 57 వేలు కార్డులు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఈ లక్ష్యం ప్రకారం చూస్తే దాదాపు మరో లక్షన్నర మంది కౌలురైతులను కౌలుకార్డులకు దూరం చేశారు. అధికారుల లక్ష్యం మేరకైనా కౌలుకార్డులు మంజూరు కాలేదు. కౌలుకార్డుల మంజూరులో నిర్లక్ష్యం.. బ్యాంకుల నుంచి పంటరుణాలు ఇవ్వడంలోనూ కొనసాగుతోంది. గతంలో కౌలురైతులకు రుణాల మంజూరులో వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేక దృష్టిసారించి బ్యాంకు అధికారులతో మాట్లాడేవారు. దీంతో కౌలుకార్డు ఆధారంగానీ, రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసైనా పంటరుణాలు మంజూరు చేసేవారు. గత ప్రభుత్వ హయాంలో రైతుసంఘాలు, రైతులు పోరాట ఫలితంగా కౌలురైతులకు రూ.వెయ్యి కోట్ల వరకూ బ్యాంకులు రుణాలిచ్చిన పరిస్థితి ఉంది. వైసిపి ప్రభుత్వంలో కౌలురైతుల గురించి పట్టించుకోవడం లేదు. కౌలుకార్డులు, మంజూరైన రుణాలు లెక్కలు సైతం వ్యవసాయ అధికారులుగానీ, బ్యాంకు అధికారులుగానీ చెప్పడం లేదు. కౌలురైతులకు బ్యాంకు రుణాలందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిన దాఖలాల్లేవు. ఏలూరు జిల్లాలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఈ జిల్లాలోని వ్యవసాయశాఖ జిల్లా అధికారులు రైతుల గురించి ఆలోచించే పరిస్థితి కూడా లేకుండా పోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఖరీఫ్‌లో కౌలురైతులకు అందిన రుణాలు అతితక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. రబీలోనైనా రుణాలు మంజూరు చేయాలని కౌలురైతులు కోరుతున్నారు. ఎరువులు, పురుగుమందుల ధరలు పెరగడంతో ఎకరాకు తక్కువగా లెక్కించినా రూ.35 వేలకు పైగా పెట్టుబడి ఖర్చవుతోంది. గతంలో పండిన ధాన్యం గ్రామాల్లోని కమీషన్ వ్యాపారులకు, మిల్లర్లుకు రైతులు అమ్ముకునేవారు. దీంతో ముందస్తుగా వ్యాపారులు, మిల్లర్లే పెట్టుబడులు పెట్టేవారు. ధాన్యం విక్రయించిన తర్వాత వారి సొమ్ములు వారు తీసుకునేవారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిబంధన విధించింది. ఇక్రాప్ ఆధారంగానే కొనుగోలు చేస్తోంది. దీంతో ధాన్యం సొమ్ము నేరుగా ఇ-క్రాప్ జరిగిన భూయజమానుల ఖాతాల్లోనే పడుతున్నాయి. దీంతో వ్యాపారులు, మిల్లర్లు ముందస్తు పెట్టుబడులు పెట్టడం ఆపేశారు. దీంతో వ్యవసాయ పెట్టుబడులకోసం కౌలురైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల నుంచి పంట రుణాలిస్తే కౌలురైతులకు మేలు జరుగుతేంది. ప్రభుత్వం ఈ విధమైన చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. దీంతో కౌలురైతులు పుస్తెలు సైతం తాకట్టుపెట్టి వ్యవసాయం చేయాల్సిన పరిస్థితులు దాపురించాయి. వ్యవసాయమంటేనే కౌలురైతులు భయపడే పరిస్థితి నెలకొంది. రబీలోనైనా కౌతురైతులకు బ్యాంకు రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.

ప్రభుత్వ సాయం సైతం అందని పరిస్థితి

ఇ-క్రాప్ ఆధారంగానే ప్రభుత్వం అందించే రైతు భరోసా, బీమా, పంట నష్టపరిహారం అందుతున్నాయి. ఇ-క్రాప్‌లో భూ యజమాని పేరు తప్ప కౌలురైతుల పేర్లు నమోదు కావడం లేదు. కౌలురైతుల పేర్లు నమోదు కావాలంటే కౌలుకార్డులుండాలి. కౌలురైతులకు అవి అందడం లేదు. 2019లో కౌలుచట్టంలో చేసిన మార్పులు కౌలురైతులకు ఇబ్బందికరంగా మారాయి. దీంతో పంట దెబ్బతిన్న పరిహారంగానీ, బీమాగానీ, రైతుభరోసా సాయంగానీ కౌలురైతులకు అందడం లేదు. వ్యవసాయం కూడా చేయని భూయజమాని ఖాతాల్లోకి ఇవి చేరిపోతున్నాయి. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీంతో కౌలురైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

తాడేపల్లిగూడెంలో జెండా ఊపి జాతాను ప్రారంభిస్తున్న నర్సింగరావు

సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ప్రచార జాతా ప్రారంభ సభలో రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు

తణుకులో..

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

భీమవరంలో జనవరి 2, 3, 4 తేదీల్లో జరగనున్న సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని, రెండో తేదీన భారీ ప్రదర్శన, బహిరంగసభల్లో కార్మికులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యాన మహాసభ ప్రచార జాతాను పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని బ్రహ్మానందరెడ్డి మార్కెట్ సెంటర్‌లో ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాల్లోని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులకు 60 సంవత్సరాలు దాటాక ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ వంటి సదుపాయాలు అమలయ్యేలా నిరంతర పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా 38 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారని, వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి సదుపాయాలూ కల్పించడం లేదని అన్నారు. మోడీ 2014లో అధికారంలోకి రాకముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని, మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత గాలికొదిలేశారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసరాల ధరలు, కరెంట్ ఛార్జీలను విపరీతంగా పెంచి పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచిందని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శులు కర్రి నాగేశ్వరరావు, పివి.ప్రతాప్, నేతలు కె.పోశమ్మ, ఎ.అజయకుమారి, కరెడ్ల రామకృష్ణ, ఎన్.రమణరావు, జి.నాగేశ్వరరావు, రాము, శ్రీను, చంద్రరావు, పైడియ్య, పెద్దిరాజు, మక్కా రాజు పాల్గొన్నారు.

పెంటపాడు: సిఐటియు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార జాతా స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌కు చేరింది. ఈ సందర్భంగా పెంటపాడు గేట్ సెంటర్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ భీమవరంలో జరిగే రాష్ట్ర మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు, సమస్యలపై చర్చిస్తామన్నారు. స్కీమ్ వర్కర్లు, హమాలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు చిర్ల పుల్లారెడ్డి, దూలం ప్రసాద్, శ్యామలాకుమారి, ఎం.సీత, పెనగంటి దుర్గ పాల్గొన్నారు.

తణుకురూరల్: కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు అలసత్వం వహిస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ ప్రశ్నించారు. సిఐటియు రాష్ట్ర మహాసభ ప్రచార జాతా మంగళవారం పట్టణంలోని నరేంద్ర సెంటర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ రెండో తేదీన భీమవరంలో జరిగే ప్రదర్శన, బహిరంగ సభకు ఉద్యోగులు, కార్మికులు పెద్దసంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. సంపద సృష్టిలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మికులను ప్రభుత్వాలు విస్మరించడం బాధాకరమన్నారు. విభజన హామీలు, ప్రత్యేక హోదా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎ.అజయకుమారి మాట్లాడుతూ స్కీమ్ వర్కర్స్‌కు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎన్.ఆదినారాయణబాబు, కార్యదర్శి గుబ్బల గోపి, నేతలు దక్షిణామూర్తి, షేక్ వలీ, శ్రీను, తోట శ్రీను, పి.నాగేంద్ర, శివ, గణేష్, రవి, కామన మునిస్వామి, గార రంగారావు, కె.నాగరత్నం, టి.రామకృష్ణ, గోవిందరాజు, వి.ఎ.రాజు, బి.భారతి, ధనలక్ష్మి, టి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ వైద్యులు గంగాధర్‌రావుకు కన్నీటి వీడ్కోలు

నివాళులర్పించిన ప్రముఖులు, నేతలు, వైద్యులు

నివాళులర్పిస్తున్న కొయ్యే మోషేన్‌రాజు



నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు బలరాం, గోపాలన్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, టిబి, ఛాతి వ్యాధుల నిపుణులు డాక్టర్ కెవిఎ.గంగాధర్‌రావు అంత్యక్రియలు అశ్రునయనాల నడుమ మంగళవారం నిర్వహించారు. పట్టణ ప్రముఖులు, అభిమానులు, బంధుమిత్రులు, ప్రజలు ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. నాగపూర్ నుంచి అంబులెన్స్‌లో ఆయన భౌతికకాయాన్ని భీమవరంలోని స్వగృహం వద్దకు తీసుకొచ్చారు. డాక్టర్ గంగాధర్‌రావు భౌతికకాయానికి శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ నారాయణమ్మ, టిడిపి నేత మెంటే పార్థసారథి, సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెఎన్‌వి.గోపాలన్, ఆదాయపు పన్ను శాఖ మాజీ అధికారి రాయసం వెంకట్రామయ్య, ఐఎంఎ అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, ప్రముఖ వైద్యులు గాదిరాజు గోపాలరాజు, కెవి.కృష్ణంరాజు, జివి.రమణరావు బిఎల్ఎన్.రంగప్రసాద్‌రాజు, సిహెచ్.రవికుమార్, విఎస్.వర్మ, ఎంవి.సూర్యనారాయణ రాజు, పి.చలపతిరాజు, భూపతిరాజు అశోక్‌వర్మసునీల్, రామశర్మ, రౌతు అప్పారావు, మురళీ కృష్ణంరాజు, యుకె.విశ్వనాథరాజు, గమిడి రామారావు, పులవర్తి నాగరాజు, బొండా వెంకటేశ్వరరావు, బొండా శ్రీరామచంద్రమూర్తి, సమతం సత్యనారాయణ, సద్గురు నాదరాజు, కొనకంచి చంద్రశేఖర్‌రావు, రావూరి వివేకానంద, మాజీ కౌన్సిలర్ వేలూరి సుబ్రహ్మణ్యం, వేలూరి శేషగిరిరావు, న్యాయవాదులు తాడిమళ్ల గిరి, కొండూరి బాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ గంగాధర్ సతీమణి కృష్ణవేణి, సోదరులు ప్రసాదరావు, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, సోదరి కుసుమ సీతాపతిరావు, కుమార్తెలు శారదా చంద్రశేఖర్, నీలిమ బాలకృష్ణ, దీపికా సందీప్, సోదరుడు కుమారుడు డాక్టర్ అబ్బులను వారు పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం బలుసుమూడి శ్మశానవాటికలో డాక్టర్ గంగాధర్ భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించారు.

విఆర్‌ఒల సమస్యలు పరిష్కరించాలని జెసికి వినతి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలోని విఆర్‌ఒల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యాన జాయింట్ కలెక్టర్ మురళీ వినతిపత్రం అందజేశారు. స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జెసికి అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు మాట్లాడుతూ విఆర్‌ఒలు ఉదయం పది నుండి సాయంత్రం 5:30 గంటల వరకే విధులు నిర్వహించగలరన్నారు. పండగ రోజులు, సెలవు రోజుల్లో విధులు నిర్వహించలేమని చెప్పారు. రీసర్వే, ఇతర రెవెన్యూ విధులపై ఒత్తిడి చేయకుండా సహకరించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నేతలు కె.కెనడీ, కె.సత్తిబాబు, టి.దానయ్య, వై.రాజమణి, జి.జక్రయ్య, జివివి.సత్యనారాయణ, యాకోబ్ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు నమూనా చెక్కు అందిస్తున్న కలెక్టర్

రూ.15 కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ

కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో వివిధ పథకాల కింద రూ.15 కోట్ల 38 లక్షల 84 వేల 250 నగదు ఖాతాల్లో 10,104 మంది లబ్ధిదారులకు జమ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. ఈ సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లో అమరావతి నుంచి సిఎం జగన్ బటన్ నొక్కి జమ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రశాంతి పాల్గొని మాట్లాడారు. అమ్మఒడి కింద 4,326 మంది లబ్ధిదారులకు రూ.5 కోట్ల 62 లక్షల 38 వేలు, వైఎస్ఆర్ కాపునేస్తం కింద 988 మందికి రూ.కోటి 48 లక్షల 20 వేలు, వైఎస్ఆర్ నేతన్న నేస్తం కింద 17 మందికి రూ.4.08 లక్షలు, వైఎస్ఆర్ వాహనమిత్ర కింద 211 మందికి రూ.21.10 లక్షలు, వైఎస్ఆర్ చేయూత కింద 955 మందికి రూ.కోటీ 79 లక్షల ఆరు వేల 250, ఇబిసి నేస్తం కింద 31 మందికి రూ.4.65 లక్షలు, జగనన్న చేదోడు కింద 17 మందికి రూ.లక్షా 70 వేలు, వైఎస్ఆర్ మత్స్యకార భరోసా కింద 46 మందికి రూ.4.60 లక్షలు, జగనన్న వసతి దీవెన కింద 862 మందికి రూ.71.07 లక్షలు, జగనన్న విద్యాదీవెన కింద 2,651 మందికి రూ.5.42 కోట్లు జమ చేసినట్లు వివరించారు. అనంతరం వివిధ పథకాల లబ్ధిదారులకు నమూనా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జెవి.మురళీ, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, బిసి కార్పొరేషన్ ఇడి పుష్పలత, జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, బిసి సంక్షేమ శాఖాధికారి గణపతిరావు, చేనేత జౌళి శాఖాధికారి అప్పారావు, డిఇఒ ఆర్‌వి.రమణ, రవాణా శాఖ ఉప కమిషనర్ టి.ఉమామహేశ్వరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి కె.శోభారాణి, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నిబద్ధతతో పని చేస్తేనే ప్రగతి సాధ్యం

తహశీల్దార్లు నిబద్ధతతో పని చేస్తేనే జిల్లా ప్రగతి సాధ్యమని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో రెవెన్యూ అంశాలపై జిల్లాలోని తహశీల్దార్లతో విస్తతస్థాయి సమీక్షా సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ పని చేయడం అంటే పనులు పెండింగ్ లేకుండా సులభంగా తక్కువ సమయంలో పని పూర్తి చేయడం అలవర్చుకోవాలన్నారు. విఆర్‌ఒలు, సర్వేయర్లు తగినంత సిబ్బంది అందుబాటులో ఉన్నారని, వారిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి చిన్న సమస్యకూ మండలాల నుండి ప్రజలు స్పందన ఫిర్యాదులను అందజేయడానికి కలెక్టరేట్‌కు వస్తున్నారని, మీ స్థాయిలోనే ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని నమ్మకం వారిలో కలిగితే ఇటువంటి పరిస్థితి ఉండదని అన్నారు. ఇప్పటికే గుర్తించిన ప్రభుత్వ భూమిని పంచాయతీలకు అప్పగించి ఎస్‌సి, ఎస్‌టి శ్మశానవాటికలకు, బిఎంసియులకు, గొడౌన్లకు కేటాయించాలన్నారు.

సూచనలు, సలహాలు అందించాలి

గ్రామాల్లో గర్భిణులను, యుక్త వయస్సు బాలికలను, బాలింతలను పరీక్షించి వారికి సక్రమంగా మందులు అందించడంతోపాటు సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ పి.ప్రశాంతి వైద్య శాఖాధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుండి పిహెచ్‌సి స్థాయి వైద్యులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. రక్తహీనత కలిగిన వారి పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం వినియోగించుకునేలా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కోవిడ్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు మాస్క్ విధిగా ధరించేలా చూడాలన్నారు.

అన్నదాత ఆక్రందన..!

కౌలురైతులకు దక్కని భరోసా
ధాన్యం కొనుగోలులో తీవ్ర ఇబ్బందులు
అటకెక్కిన డెల్టా ఆధునికీకరణ
ధర లేక, మేత ధర పెరుగుదలతో ఆక్వా రైతులు గగ్గోలు
ధర హెచ్చుతగ్గులతో ఆయిల్‌పామ్ రైతులు కుదేలు
పంపుసెట్లకు విద్యుత్ మీటర్ల బిగింపు సన్నాహాలపై ఆందోళన

తమది రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పడం మినహా అన్నదాత ఆక్రందనలు పట్టించుకునే పాలకులే లేకుండా పోయారు. ప్రభుత్వాలు మారినా రైతన్నలను కష్టాలు మాత్రం వీడటం లేదు. రైతుభరోసా నుంచి బీమా, పంట నష్టపరిహారం ఏఒక్కటీ వాస్తవ సాగుదారుడైన కౌలురైతుకు అందడం లేదు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అన్నదాతకు కంటి మీద కునుకులేకుండా చేస్తోంది. పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులకు.. ఇస్తున్న మద్దతు ధరకు పొంతన లేకుండాపోయింది. రోజురోజుకీ కష్టాలు పెరగడంతో సాగుదారులు వ్యవసాయం నుంచి తప్పుకునే గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి.

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

అందరికీ అన్నం పెట్టే అన్నదాత కంట్లో కన్నీటి సుడులు తిరుగుతున్నాయి. రెండు జిల్లాల్లో దాదాపు 39 లక్షల జనాభా ఉంది. 80 శాతానికిపైగా ప్రజలు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్నారు. రెండు జిల్లాల్లోనూ ఖరీఫ్‌లో 5.50 లక్షలు, రబీలో 4.60 లక్షల ఎకరాల్లో వరిసాగు చేస్తున్నారు. లక్ష ఎకరాల్లో మొక్కజొన్న, మరో లక్షా 20 వేల ఎకరాల్లో పామాయిల్, దాదాపు 40 వేల ఎకరాల్లో పొగాకు, 50 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో మామిడి, ప్రత్తి, కొబ్బరి, మిరప వంటి అనేక పంటలు పండుతున్నాయి. దాదాపు రెండు లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు ఉంది. గడిచిన ఏడాదిలో జిల్లా రైతాంగం పడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఏడాది ఆరంభం జనవరిలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలవరం, భీమడోలు, నిడమర్రు వంటి అనేక మండలాల్లో యూరియా దొరక్క రైతులు క్యూలో నిలబడాల్సిన దుస్థితి రావడంతో ఆందోళనకు దిగడం సైతం జరిగింది. రెండు జిల్లాల్లోనూ మూడు లక్షల మంది వరకూ కౌలురైతులు ఉండగా, అధికారులు నిర్దేశించుకున్న కౌలుకార్డుల లక్ష్యం లక్షా 36 వేలు మాత్రమే. బ్యాంకు రుణాలు సైతం కౌలురైతులకు అంతంతమాత్రంగానే అందిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం అందించే బీమా, దెబ్బతిన్న పంటల పరిహారం సైతం రైతులకు అందలేదు. 2021 ఖరీఫ్‌లో దెబ్బతిన్న 35,152 ఎకరాలకు సంబంధించిన పంట నష్టపరిహారం రూ.20.53 కోట్లు 2022లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ఈ పరిహారంలో ఒక్కశాతం కూడా కౌలురైతులకు అందలేదు.

వరి రైతుల ఇబ్బందులు తారాస్థాయికి చేరాయి. ఇ-క్రాప్ ఆధారంగా ధాన్యం కొనుగోలు విధానాన్ని ప్రభుత్వం తెచ్చింది. కౌలుకార్డులు ఇవ్వకపోడంతో ఇ-క్రాప్‌లో భూయజమానుల పేర్లే నమోదు చేశారు. దీంతో ధాన్యం సొమ్ము భూయజమానుల ఖాతాలోనే పడుతోంది. దీంతో కౌలురైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఏడాది రబీ ధాన్యం విక్రయాలను రైతులు మే నెలాఖరుకు పూర్తి చేశారు. 21 రోజుల్లో జమ చేయాల్సిన ధాన్యం సొమ్ము నవంబర్ వరకూ కూడా పూర్తిస్థాయిలో జమచేయని పరిస్థితి నెలకొంది. రెండు జిల్లాల్లోనూ రబీలో రూ.1752 కోట్లు విలువ చేసే ధాన్యం విక్రయిస్తే జూన్ నెలాఖరుకు జమైన సొమ్ము రూ.412 కోట్లు మాత్రమే. మూడు లక్షలు దాటిన ధాన్యం సొమ్మును నిలుపుదల చేసి రైతులను ముప్పుతిప్పలు పెట్టింది. ఖరీఫ్‌లో తెచ్చిన నూతన ధాన్యం కొనుగోలు విధానం అత్యంత దారుణంగా మారింది. సంచులు లేక, సర్వర్లు పని చేయక, లారీలు లేక, తేమశాతం పేరుతో మిల్లర్ల కోత, తూకం తగ్గిందని రైతుల నుంచి మిల్లర్ల డబ్బు వసూలుతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డిసెంబర్ పూర్తవుతున్నా ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ఇప్పటికీ పూర్తికాని పరిస్థితి ఉంది. గడిచిన రబీలో ఎండు తెగులుతో ఉంగుటూరు నియోజవర్గంలో వరిపంట దెబ్బతింది. ఎకరాకు 25 బస్తాల దిగుబడి కూడా రాని పరిస్థితి నెలకొంది. అయినా ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయమూ అందలేదు. జులైలో కురిసిన వర్షాలకు ఎర్రకాలువ పొంగడంతో తాడేపల్లిగూడెం మండలంలోని పొలాలు నీటమునిగి రైతులు నష్టపోయారు.

హెచ్చుతగ్గులతో పామాయిల్ రైతులు కుదేలు

ఏలూరు జిల్లాలోని దాదాపు 22 మండలాల్లో లక్షా 20 వేల ఎకరాల్లో పామాయిల్ సాగవుతోంది. గడిచిన ఏడాది డిసెంబర్‌లో టన్ను పామాయిల్ ధర రూ.23 వేలు పలికింది. దీంతో కౌలురైతులు పామాయిల్ సాగువైపు మొగ్గుచూపారు. ఎకరాకు గతంలో కౌలు రూ.50 వేలు ఉండగా ధర బాగుండటంతో రూ.లక్ష నుంచి రూ.లక్షా 20 వేలు వరకూ కౌలు పెరిగింది. పంట చేతికొచ్చేసరికి మార్చి, ఏప్రిల్‌లో టన్ను ధర రూ.13 వేలకు పడిపోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పామాయిల్ సాగు విస్తరణలో మొక్కల అందజేతలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. దీంతో మొక్కకు రూ.600కుపైగా చెల్లించి బ్లాకులో కొనుగోలు చేసుకోవాల్సి వస్తోంది.

మొక్కజొన్న రైతులు గగ్గోలు

జిల్లాలో దాదాపు లక్ష ఎకరాల్లో మొక్కజొన్న సాగవుతోంది. 50 వేల ఎకరాల్లో కమర్షియల్, మరో 50 వేల ఎకరాల్లో సీడ్స్ సాగవుతోంది. గత ఏప్రిల్‌లో మొక్కజొన్న కొనుగోలుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దీంతో దళారుల ఇష్టారాజ్యంగా మారింది. అప్పటి వరకూ క్వింటా ధర రూ.2300 ఉండగా, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రూ.2100కు పడిపోయింది. సీడ్స్ సాగుకు సంబంధించి కంపెనీలు రైతులకు అగ్రిమెంట్లు రాయపోవడంతో దిగుబడులు రాకపోయినా రైతులకు నష్టపరిహారం అందలేదు. దీంతో రైతులు మొక్కజొన్న సాగులో తీవ్ర నష్టాలను చవిచూశారు. పొగాకు, చెరకుకు సంబంధించి సరైన ధర లభించకపోవడంతో రైతులు నష్టాలు మూటగట్టుకున్నారు.

అటకెక్కిన ఆధునికీకరణ

జిల్లాలో డెల్టా ఆధునికీకరణ పూర్తిగా అటకెక్కింది. ఈ ఏడాది సైతం రెండు జిల్లాల్లోనూ ఆధునికీకరణ పనులు సాగలేదు. ఈ ఏడాది 40 పనులకు సంబంధించి రూ.150 కోట్లు విలువ చేసే ఆధునికీకరణ పనులకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అయితే ప్రభుత్వం ఆమోదం తెలపలేదు. గడిచిన రబీలోనూ ఆధునికీకరణ పనులు లేక సాగు నీరు కోసం రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. కాళ్ల, పాలకోడేరు, ఆచంట, నిడమర్రు వంటి అనేక మండలాల్లో రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడింది. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆధునికీకరణ పనులు పూర్తిగా అటకెక్కాయి.

పంపుసెట్లకు విద్యుత్ మీటర్ల గుబులు

జిల్లాలోని మెట్ట ప్రాంతంలో దాదాపు లక్ష వరకూ వ్యవసాయ మోటార్లు ఉన్నాయి. పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు బిగించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంపై రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బెదిరించి రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుని మీటర్ల బిగింపునకు ఏర్పాట్లు చేస్తోంది. వేసవిలో విద్యుత్ కోతలతో మెట్ట రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మొక్కజొన్న, పొగాకు, వేరుశెనగ, చెరకు, మిర్చి రైతులు సాగునీరుకోసం నలిగిపోయారు. దీంతో జీలుగుమిల్లి, లింగపాలెం, కొయ్యలగూడెం వంటి అనేక మండలాల్లో రైతులు సబ్‌స్టేషన్ల వద్ద ఆందోళనలకు దిగారు.

ఆక్వా రైతు విలవిల

రెండు జిల్లాల్లోనూ దాదాపు రెండు లక్షల ఎకరాల్లో రైతులు ఆక్వా సాగు చేస్తున్నారు. దీనిలో 90 వేల ఎకరాల్లో చేపల సాగు, మిగిలింది రొయ్యల సాగు ఉంది. ఈ ఏడాదిలో ఆక్వా మేత ధరలు విపరీతంగా పెరిగాయి. రొయ్య ధర మాత్రం భారీగా పడిపోయింది. వంద కౌంట్ ధర రూ.130కు పడిపోవడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. దీంతో సరైన ధర ఇవ్వకపోతే క్రాప్ హాలిడే ప్రకటిస్తామని ఆక్వారైతులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దీంతో వందకౌంట్ ధర రూ.240గా నిర్ణయించి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినా ఆక్వా కంపెనీలు అమలు చేయలేదు. ప్రభుత్వం సైతం పట్టించుకోలేదు. ప్రస్తుతం వందకౌంట్ ధర రూ.210గా ఉంది. గడిచిన వేసవిలో విద్యుత్ కోతలతో ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డీజిల్ ఖర్చు తడిసిమోపెడైంది. ధరలు భారీగా పెరిగిపోవడం, పంటకు సరైన ధర లేకపోవడంతో ఆక్వా రైతులు ఈఏడాది తీవ్ర నష్టాలను చవిచూశారు.

రైతుల నుంచి వివరాలు నమోదు చేసుకుంటున్న సిఐడి పోలీసులు

సిఐడి అధికారుల దర్యాప్తు ముమ్మరం

ప్రజాశక్తి - మొగల్తూరు

నకిలీ లీజు అగ్రిమెంట్‌తో బ్యాంకుకు టోకరా వేసిన కేసుపై సిఐడి అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. రాజమండ్రి నుండి వచ్చిన సిఐడి ఎస్ఐ శ్రీనివాసరావు మంగళవారం మొగల్తూరు 3వ సచివాలయ పరిధిలోని రైతులతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని ముత్యాలపల్లి, శేరేపాలెం, మొగల్తూరు గ్రామాల్లోని కొంత మంది రైతులకు చెందిన వ్యవసాయ భూములు, మామిడి తోటల్లో ఆక్వాసాగు చేస్తున్నామంటూ పలువురు నకిలీ లీజు అగ్రిమెంట్లు సృష్టించి గణపవరంలోని ఓ జాతీయ బ్యాంక్ నుండి కోట్లాది రూపాయల రుణం పొందారు. తీసుకున్న రుణం తిరిగి చెల్లించకపోవడంతో బ్యాంక్ అధికారులు రైతులకు నోటీసులు పంపారు. దీనిపై సిఐడి అధికారులు రైతుల వద్దకు వచ్చి వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐడి ఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 2 బృందాలు మొగల్తూరు, ముత్యాలపల్లి, శేరేపాలెం, పేరుపాలెం గ్రామాల్లో రైతుల నుండే వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన తెలిపారు.

అన్నా క్యాంటీన్ వద్ద అన్నదానం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఆకలితో అలమటించే వారికి పట్టెడన్నం పెట్టడమే టిడిపి అభిమతమని పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ అన్నారు. మంగళవారం స్థానిక అన్నా క్యాంటీన్ వద్ద పేదలకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ ఏ ఒక్క పేదవాడూ ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో టిడిపి అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నా క్యాంటీన్లను ఎత్తివేసి పేదల కడుపు కొట్టారని విమర్శించారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గంధం సతీష్ మాట్లాడుతూ పేదోడికి కూడు గూడు గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. డిసిసిబి మాజీ డైరెక్టర్ దాసరి అప్పన్న మాట్లాడుతూ టిడిపిని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాతూరి రాంప్రసాద్ చౌదరి, పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు పట్నాల రాంపండు, పరిమి రవికుమార్, కిలపర్తి వెంకట్రావు పాల్గొన్నారు.

టిడిపికి ఇదేం ఖర్మ : తాతాజీ

ప్రజాశక్తి - పాలకొల్లు

తమకు, తమ పార్టీకి ఇదేం ఖర్మ అంటూ టిడిపి నేతలు అనుకుంటున్నారని, ఇంటింటికీ వెళ్లి జగన్ చేస్తున్న పథకాలను చూసి కన్నీటి పర్యంతమవుతున్నారని డిసిఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ చెప్పారు. తన కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు, ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడుతోపాటు టిడిపి నేతలు దిగాలు పడుతున్నారని చెప్పారు. జగన్ చేస్తున్న పథకాల ఆలోచన తనకు రాలేదని చంద్రబాబు తన పార్టీ మనుగడ కోల్పోతుందని ఈ వయసులో నా పార్టీకి, నాకు ఇదేం ఖర్మ అని రోదిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రేలంగి శ్రీను, మాజీ సర్పంచి గంటా నరేష్, పెచ్చెట్టి కృష్ణాజీ, పిల్లా అప్పాజీ, షేక్ వల్లి పాల్గొన్నారు.

856 పింఛన్ల రీ వెరిఫికేషన్

తణుకు:తణుకు పురపాలక సంఘ పరిధిలోని వృద్ధాప్య, వితంతులకు సంబంధించి 856 పింఛన్లు వివిధ కారణాలతో రీ వెరిఫికేషన్ చేస్తున్నట్లు మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు, ఇన్కమ్ టాక్స్, ఫోర్ వీలర్ ఇలా ప్రభుత్వం తదితర కారణాలతో రీ వెరిఫికేషన్ కోసం తిరిగి వచ్చాయని చెప్పారు. రీ వెరిఫికేషన్ కోసం వచ్చిన పింఛన్లు ఏవీ తొలగించడం జరగదని, పింఛనుదారుల వివరణ కోరుతూ నోటీసులు జారీ చేశామని తెలిపారు. నోటీసు ప్రకారం సంబంధిత ధ్రువపత్రాలతో అర్జీని సంబంధిత వార్డు సచివాలయంలో అందజేసినట్లయితే పింఛను పునరుద్ధరించబడుతుందని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కు పింఛనుదారులు సహకరించాలని కోరారు.

బాధితులకు ముదునూరి పరామర్శ

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని పేరుపాలెం సౌత్, పేరుపాలెం నార్త్, కెపి పాలెం నార్త్ గ్రామాల్లో ఇటీవల అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకున్న వారిని మంగళవారం చీఫ్‌విప్ ముదునూరి ప్రసాద్‌రాజు పరామర్శించారు. పేదలకు అండగా ప్రభుత్వం ఉంటుందన్నారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

'టిడిపి బలోపేతానికి కృషి చేయాలి'

ప్రజాశక్తి - పెనుగొండ

టిడిపి అధికారంలోకి రావాలంటే బూత్ కన్వీనర్లు బాగా పనిచేయాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అధ్యక్షతన పట్టణంలోని బూత్ కన్వీనర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, గంధం వెంకట్రావు, నానాజీ వేంద్ర రాము, నక్కా శాస్త్రి సురేష్, మండా ప్రసాద్ పాల్గొన్నారు.

బాధితునికి వసుధ ఫౌండేషన్ సాయం

ప్రజాశక్తి - పాలకోడేరు

గరగపర్రు పంచాయతీ పరిధిలోని ఉప్పరగూడెం ప్రాంతానికి చెందిన చింతపల్లి శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావుకు వైద్యం నిమిత్తం వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. దీనిలో భాగంగా ఈ నగదును మంగళవారం శ్రీనివాసరావుకు సంస్థ ప్రతినిధి యండగండి వెంకటరాజు అందజేశారు.

కార్మిక చట్టాల అమల్లో ప్రభుత్వం విఫలం

తాడేపల్లిగూడెం:కార్మిక చట్టాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారపల్లి రమణారావు విమర్శించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో దాసిరెడ్డి కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారపల్లి రమణారావు పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలో భవన నిర్మాణ కార్మికులకు చట్టాలు అమలు చేయకుండా 12, 14 మెమో అధికారులకిచ్చి సంక్షేమ పథకాలు నిలుపుదల చేసిందన్నారు. ప్రభుత్వం 1280 కోట్ల రూపాయలు దారిమళ్లించిందని, వెంటనే ఆ సొమ్మును సంక్షేమ బోర్డుకు జమ చేయాలని కోరారు. జనవరి 2, 3, 4 తేదీల్లో భీమవరంలో జరిగే 16వ సిఐటియు రాష్ట్ర మహాసభలో కార్మికుల పోరాటాల కోసం దిశా నిర్దేశం చేస్తామని తెలిపారు. భారీ ప్రదర్శన, బహిరంగ సభలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండా సూరిబాబు, దూలం ప్రసాద్, మొగమోట్ల నాగ బుల్లిరాజు, ఆకుల రాజా, పి.మధుసూదన్ రావు పాల్గొన్నారు.

మహిళా పోలీసులు సర్వే చేయడం లేదు : ఎస్ఐ

ప్రజాశక్తి - ఆకివీడు

మండలంలో ఎక్కడా మహిళా పోలీసులు ఏ విధమైన సర్వేలు నిర్వహించడం లేదని ఎస్ఐ కె.రాజారెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మహిళా పోలీసులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వ్యక్తుల వ్యక్తిగత సంబంధాలపై అధికార సర్వే జరుగుతోందన్న విషయాలను ఆయన ఖండించారు. వ్యక్తుల వ్యక్తిగత వివరాలు గానీ ఆస్తి వివరాలు గానీ వారు సేకరించడం లేదన్నారు. పాఠశాలలను తనిఖీ చేయడం, బాలబాలికలకు అవగాహన కల్పించడం, ఆపద సమయాల్లో వారిని వారు ఎలా రక్షించుకోవాలో తెలిపే టోల్ ఫ్రీ నెంబర్ గురించి వివరించడం కోసం మాత్రమే తమకు యాప్ ఇచ్చారని మహిళా పోలీసులు వివరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మండలంలోని శివదేవుని చిక్కాల, పూలపల్లి, చింతపర్రు, వెలివెల ప్రభుత్వ పాఠశాలల్లో జెడ్‌పి చైర్మన్ కౌరు శ్రీనివాస్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్‌పి చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కార్పొరేట్ స్థాయి విద్యను విద్యార్థులకు అందించాలని సంకల్పించారని తెలిపారు. దానిలో భాగంగా ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.14500 విలువైన ట్యాబ్‌లను అందజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకుని ఉన్నత స్థితికి చేరాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి చిట్టూరి కనకలక్ష్మి, జెడ్‌పిటిసి నడపన గోవిందరాజులు నాయుడు, మండల కన్వీనర్ మైఖేల్ రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసిన జెడ్‌పి చైర్మన్ శ్రీనివాస్

పాలకొల్లు : విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్‌పి చైర్మన్ కౌరు శ్రీనివాస్ తెలిపారు. స్థానిక బిఆర్ఎంవి హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు మంగళవారం జెడ్‌పి చైర్మన్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. విద్యార్థులు వాటిని వినియోగించుకుని చదువుల్లో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చందక సత్తిబాబు, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ కెల్ల పెద్దిరాజు పాల్గొన్నారు.

పోడూరు : కవిటంలోని మేడపాటి పరసురామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థులకు మంగళవారం సర్పంచి చుట్టుగుల్ల పూర్ణిమ ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి పూర్ణిమ మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంకేతికతను, మెరుగైన జ్ఞానాన్ని అందించేందుకు ట్యాబ్‌లు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎస్‌కెవి.ప్రేమజ్యోతి, ఎంపిటిసి కుక్కల సూరిబాబు, ఉప సర్పంచి పి.సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

వ్యాపారులపై పన్నుల బాదుడు

టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి

భీమవరం రూరల్ : రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వ్యాపారుల నుంచి అధికారం పన్నులు వసూలు చేస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి తెలిపారు. టిడిపి వాణిజ్య విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గునుపూడి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లబోయిన గోవింద ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముందుగా ఆదినారాయణబజార్ సెంటర్లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం వ్యాపారులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకుని ఆమె మాట్లాడారు. ప్రభుత్వం పశువుల దాణాపై పన్ను, వ్యాపారస్తుల షాపులకు పెట్టుకునే బోర్డులపై కూడా పన్నులు విధించి వారి నడ్డి విరుస్తోందన్నారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, రాష్ట్ర కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.ఈశ్వర్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట కృష్ణప్రసాద్,నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్లు పునరుద్ధరించాలని వినతి

ప్రజాశక్తి - నరసాపురం

పట్టణంలో పేదలకు, వికలాంగులకు రద్దు చేస్తామని నోటీసులిచ్చిన 590 పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని టిడిపి నాయకులు పాలూరు బాబ్జి డిమాండ్ చేశారు. పేదలు, వికలాంగులు, వృద్ధులకు పెన్షన్లు తీసివేయడం దారుణమన్నారు. పెన్షన్లు పునరుద్ధరించే వరకూ టిడిపి పోరాటం ఆగదని నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అధికారి అంతరామారావు, పొన్నల నాగబాబు, పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు పాల్గొన్నారు.

గూడెంలో ఉచిత వైద్య శిబిరం

తాడేపల్లిగూడెం:స్థానిక హెడ్ పోస్టాఫీస్ రోడ్డులోని చైతన్య ఎమర్జెన్సీ హాస్పటల్లో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. దాదాపు 800 మంది ఈ శిబిరంలో ఉచిత వైద్య సేవలు పొందారు. చైతన్య హాస్పటల్స్ వ్యవస్థాపకులు కె.సోమేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పలువురు వైద్యులు సేవలందించారు. విజయవాడ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్య బృందం, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ జి.శరత్‌బాబు ఆధ్వర్యంలో ప్రముఖ కిడ్నీ వైద్యులు శ్వేత దండమూడి, ప్రముఖ డయాబెటాలజిస్ట్ కె.గీత ప్రియదర్శిని, సీనియర్ న్యూరో సర్జన్ ఎస్.ప్రాజ్ఞ, జనరల్ వైద్యులు పి.దివ్యశ్రీ వైద్య సేవలందించారు. షుగర్, బీపీ, థైరాయిడ్, లిక్విడ్ ప్రొఫైల్ తదితర వాటికి ఉచిత రక్తపరీక్షలు నిర్వహించారు. మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ మేనేజర్ ప్రసాద్, బాకా వెంకటేశ్వరరావు, దూలం నాగరాజు, పులవర్తి రాంపండు పాల్గొన్నారు.

పేరుపాలెం సౌత్‌లో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - మొగల్తూరు

నూతన సంవత్సరం నుంచి ప్రభుత్వం వృద్ధులకు పింఛను రూ.2,750 అందించనుందని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాద్‌రాజు అన్నారు. మంగళవారం పేరుపాలెం సౌత్‌లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామంలో చేపట్టిన, చేయాల్సిన అభివృద్ధిపై వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్షించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్‌పిటిసి తిరుమాని బాపూజీ, ఓసూర్ విజ్జిబాబు, తన్నీడి గిరి, పోతుల రమేష్ పాల్గొన్నారు.

ఉండిలో పర్యటిస్తున్న పివిఎల్ నరసింహరాజు

ఉండి: సైకిల్ యాత్ర చేసినంత మాత్రాన టిడిపిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. ఉండి రెండో సచివాలయ పరిధిలో నాలుగో రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పివిఎల్ మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చడంతో ప్రభుత్వంపై ప్రతి ఒక్కరూ సంతృప్తిగా ఉన్నారన్నారు. హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన ఘనత టిడిపిదే అన్నారు. గడపగడపకూ వెళితేనే ప్రజల సమస్యలు, కష్టాలు తెలుస్తాయని అంతేగాని సైకిల్ యాత్ర చేసినంత మాత్రాన టిడిపిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కమతం సౌజన్య బెనర్జీ, ఉప సర్పంచి కళ్యాణ్ వర్మ, ఎంపిపి శ్రీహరి నారాయణరాజు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యాన మోడల్ టెస్ట్ పేపర్లు అందజేత

ప్రజాశక్తి - యలమంచిలి

మండలంలోని కొంతేరు, యలమంచిలి, దొడ్డిపట్ల ఉన్నత పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో దాతల సహకారంతో యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ప్రచురించిన మోడల్ టెస్ట్ పేపర్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలలో జరిగిన కార్యక్రమాల్లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.క్రాంతికుమార్, మండల అధ్యక్షులు ఇడివి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పంతం రామ్మూర్తి నాయుడు, సహాధ్యక్షులు కుడిపూడి సత్యనారాయణ, ఆఫీసు బేరర్లు పెచ్చెట్టి నాగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా ర్యాలీ

తణుకు:ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని కోరుతూ తణుకు పట్టణ, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా మంగళవారం పట్టణంలో చైతన్య స్కూల్ విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ వీరబాబు, ట్రాఫిక్ ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధించబడునని చెప్పారు. మైనర్లకు వాహనాలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని చెప్పారు. తణుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారందరూ హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్కూల్ విద్యార్థులు, పట్టణ ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని

ఆర్‌టిసి ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక డిపో పక్కన నేషనల్ మజ్దూర్ యూనిటీ, డిపో కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌టిసి సంఘం నాయకులు రిలే నిరాహార దీక్షలను మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కార్యదర్శి ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్య కార్డులకు బదులు, పాత విధానంలో ఆర్‌టిసి ఉద్యోగులకు వైద్య సదుపాయం కల్పించాలన్నారు. డ్రైవర్లపై కెఎంపిఎల్ వేధింపులు ఆపాలన్నారు. సిక్ కాలానికి జీతాలు చెల్లించాలన్నారు. దీక్షల్లో బి.జయవీర్ సింగ్, వైఎం కృష్ణ, విక్రాంత్, తోట ప్రసాద్ పాల్గొన్నారు.

కాళ్లకూరు వెంకన్న ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - కాళ్ల

జనవరి 2న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా కాళ్లకూరు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మూల విరాట్ దర్శనానికి ఆలయంలోపల క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే వృద్ధులు, చిన్నారులకు ఉచితంగా పాలు అందించనున్నారు. యాత్రికులకు తాగునీరు, ఉచిత ప్రసాదాలు అందిస్తామని దేవస్థానం ఛైర్మన్ దండు వెంకట కృష్ణంరాజు, ఎఒ చాగంటి సురేష్ నాయుడు తెలిపారు. చక్కెర పొంగలి రూ.15, పులిహోర పది రూపాయలు, లడ్డు పది రూపాయలకు విక్రయిస్తామన్నారు. అనంతరం ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు.

రబీలో విత్తనశుద్ధి తప్పనిసరి : ఎడిఎ

ప్రజాశక్తి - ఉండి

రబీ సాగులో విత్తన శుద్ధి తప్పనిసరి అని ఎడిఎ కెఎస్ఎస్.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వాంద్రం గ్రామంలో మండల వ్యవసాయాధికారి సంధ్య అధ్యక్షతన నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రబీలో సూడోమోనస్ ఫ్లోరిసెన్స్‌తో విత్తన శుద్ధి చేయడం వల్ల ఎక్కువ లాభాలు ఉంటాయన్నారు. రైతులు ముందస్తు నాట్లు వేసుకుంటే నీటి సమస్య తలెత్తదన్నారు. దాళ్వా సాగుకు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సత్యనారాయణ, చింతల గోవిందరావు, గేదెల నర్సింహమూర్తి, బుద్ధరాజు రంగరాజు పాల్గొన్నారు.

వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడండి

ప్రజాశక్తి - ఉండి

సైకిల్ యాత్రలో ఎంఎల్ఎ రామరాజు

రాష్ట్రంలో నెలకొన్న వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలని ఎంఎల్ఎ మంతెన రామరాజు పిలుపునిచ్చారు. మంగళవారం పాలకోడేరు మండలం మైప నుండి ప్రారంభమైన సైకిల్ యాత్ర ఉండి మండలం యండగండి, ఉనుదుర్రు, పాందువ్వ, ఆరేడు, కలిగొట్ల, కోలమూరు, పాములపర్రు, ఉండి, ఎన్ఆర్‌పి అగ్రహారం, కలిసిపూడి, చెరుకువాడ, అర్తమూరు మీదుగా ఆకివీడు మండలం పెదకాపవరం చేరుకుంది. ఈ సైకిల్ యాత్రలో భాగంగా వెళ్లిన ప్రతి గ్రామంలోనూ మహిళలు ఎదురొచ్చి ఎంఎల్ఎకు హారతులిచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. రాష్ట్రంలో నెలకొన్న అరాచక పాలనను తరిమికొట్టాలని ప్రజలకు, రైతులకు, టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. రైతు భరోసాల ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని తేమశాతం పేరుతో తిరిగి వెనక్కి పంపించడం సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వం ఎక్కువ ధాన్యం పండించిన రైతుకు ఉత్తమ రైతు అవార్డును ఇస్తే ప్రస్తుత ప్రభుత్వం ఉత్తమ రైతును కాస్తా ఉత్తి రైతుగా మార్చిందన్నారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50 పైసలకే ఇస్తానని కేవలం ఒక్క సంవత్సరం మాత్రమే ఇవ్వడం ఎంత వరకు సమంజసం అన్నారు. ప్రభుత్వం మద్యాన్ని ప్రధాన ఆదాయ వనరుగా మార్చేసిందని విమర్శించారు.

ఎంఎల్ఎ రామరాజుకు హారతులిస్తున్న మహిళలు

పెట్రోల్, డీజిల్ ధరలపై పన్నులు విపరీతంగా వేయడమే కాకుండా దేశంలోనే పెట్రోల్, డీజిల్ ధరల్లో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, మండల ఉపాధ్యక్షులు జగపతిరాజు బాలరాజు, ప్రధాన కార్యదర్శి కిన్నెర వెంకన్న, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు పెన్మెత్స బాలరాజు, బండారు వీర రాఘవులు, మంతెన సూర్యనారాయణ రాజు, గొట్టం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విరిగిన శృంగవృక్షం రైల్వేగేటు

నిలిచిన ట్రాఫిక్

పాలకోడేరు : శృంగవృక్షం రైల్వే గేటు మంగళవారం విరిగిపోయింది. ఈ నేపథ్యంలో జాతీయ రహదారిలో రైల్వే గేటు వద్ద భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఉదయం 11 గంటల సమయంలో రైలు వెళ్లిన తరువాత గేటు తెరిచే క్రమంలో పాలకొల్లు వైపు ఉన్న గేటు విరిగిపోయింది. భీమవరం వైపు ఉన్న మరో గేటు కొద్దిగా పైకిలేచి నిలిచిపోవడంతో ద్విచక్రవాహనదారులు ఒక్కసారిగా ట్రాక్‌పైకి వెళ్లడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. సుమారు 30 నిమిషాలపాటు రాకపోకలు నిలిచిపోవడంతో గేటుకు ఇరువైపులా అర కిలోమీటరు మేర వాహనాలు బారులుతీరాయి. సిబ్బంది గేటుకు తాత్కాలిక మరమ్మతులు చేయడంతో వాహనాలు రాకపోకలు కొనసాగాయి. ఉండి, శృంగవృక్షం, వీరవాసరం గ్రామాల్లోని రైల్వే గేట్లు ఇటీవల విరిగిపోవడంతో పలుమార్లు ఇలానే ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. రైల్వే గేట్లు మాటిమాటికి విరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. నిత్యం ఇటువంటి సమస్య ఏర్పడడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

శృంగవృక్షం రైల్వే గేటు విరిగడంతో నిలిచిపోయిన ట్రాఫిక్

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU
O.S.571/2020
Between:
Bank of Baroda (Erstwhile vijaya Bank), Tanuku ...Plaintiff
Vs
Midde Krishna Kumari another ...Defendants
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు: 1.మిద్దె క్రిష్ణ కుమారి, W/o.వీరయ్య, హిందువు, స్త్రీ, 44 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2.దొంగా సోమేశ్వరరావు, S/o.మునెయ్య, హిందువు, పురుషుడు, 38 సం॥లు, పాలకొల్లు.
పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.30-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.
N.Ravi Shankar
Advocate, Tanuku.

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC, ST కోర్టు, రాజమహేంద్రవరం
MVOP 204/2019
Between:
Kancharla Subba Lakshmi ...Petitioner
AND
Medidhi Sandeep, S/o. Vijay Bhaskar, Driver, D.No. 5-19, Yenuguvari Lanka, Narasapuram, W.G.Dist., ...Respondent
నోటీసు
పై నెంబరు గల దావాలో పై నెంబరు గల 1వ రెస్పాండెంటు పై కోర్టు వారి ఎదుట ది. 04-1-2023వ తేదీని ఉదయం 10 గంటలకు స్వయంగా గాని, అడ్వకేటు గారి ద్వారా గాని హాజరయి ఆక్షేపణలు తెలియజేసుకోవలసి యున్నది. అట్లు హాజరు కాని పక్షము నందు మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
జి.వెంకటేష్, అడ్వకేట్
పిటీషనరు తరపు అడ్వకేటు
18-12-3, కృష్ణా నగర్ రాజమండ్రి
రాజమండ్రి 19-12-2022
సెల్: 9642030340

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU
O.S.574/2020
Between:
Bank of Baroda (Erstwhile vijaya Bank), ...Plaintiff
Vs
Vemula Jayaraju another ...Defendants
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు: 1.వేముల జయరాజు, S/o.యర్రయ్య, హిందువు, పురుషుడు, 40 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2.కట్టా మురళి, S/o.వెంకటేశ్వరరావు, హిందువు, పురుషుడు, 36 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.29-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.
N.Ravi Shankar
Advocate, Tanuku.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU
O.S.553/2020
Between:
Bank of Baroda (Erstwhile vijaya Bank), Tanuku ...Plaintiff
Vs
Vemula Uma Varalakshmi another ...Defendants
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు: 1.వేముల ఉమావరలక్ష్మీ, W/o.గంగాధరరావు, హిందువు, పురుషుడు, 61 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2.కొండేటి రాణి, W/o.బుజ్జిబాబు, హిందువు, స్త్రీ 44 సం॥లు, డోరునెం.22-5-2, పాలకొల్లు.
పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.30-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.
N.Ravi Shankar
Advocate, Tanuku.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU
O.S.186/2020
Between:
Bank of Baroda (Erstwhile vijaya Bank), Alamuru ...Plaintiff
Vs
Relangi padmavathi another ...Defendants
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు: 1.రేలంగి పద్మావతి, W/o.నరసింహమూర్తి, హిందువు, స్త్రీ, 52 సం॥లు, పాలకొల్లు.
2.వేముల ప్రసాద్, S/o.వెంకటరత్నం, హిందువు, పురుషుడు, 55 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.29-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.
T.Ramadevi
Advocate, Tanuku.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU
O.S.196/2020
Between:
Bank of Baroda (Erstwhile vijaya Bank), ...Plaintiff
Vs
Midde Lalitha Kumari another ...Defendants
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు: 1.మిద్దే లలిత కుమారి, W/o.రామారావు, హిందువు, స్త్రీ, 40 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2.పితాని సత్యనారాయణ, S/o.గాంధీ, హిందువు, పురుషుడు, 47 సం॥లు, పాలకొల్లు.
పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.30-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.
T.Ramadevi
Advocate, Tanuku.

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.
EA.70/2022 in EP No.27/2021
in O.S.No.403/2015
బిట్వీన్:
వెజ్జు దేవి వరప్రసాద్ మరియు మరి ఒకరు ...క్లైమ్ పిటిషనర్స్
మరియు
చిలుకూరి చిన సత్యనారాయణ మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్
టు:
3వ రెస్పాండెంట్: చిలుకూరి దుర్గారావు, తండ్రి ధర్మారావు, హిందు, మగ, 50 సం॥లు, వ్యవసాయము, R/o.డోరునెం.6-18, ద్వారాక తిరుమల గ్రామము మరియు మండలము, పశ్చిమగోదావరి జిల్లా.
పై నంబరు గ్రంథములో మీరు 3వ రెస్పాండెంట్ అయివున్నారు. మేము ఎన్నిసార్లు కోర్టు ద్వారా మీకు సమన్లు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పత్రికా ముఖంగా తెలియజేయునది ఏమనగా ది.19.1.2023వ తేదీన, పై నెంబరు గ్రంథములో శ్రీ కోర్టు వారి యెదుటను హాజరు నిమిత్తము వాయిదా అయివున్నది. కావున ఆరోజు ఉదయము 10.30 ని॥లకు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు పై నెంబరు గ్రంథముల మీ యొక్క పరోక్షంగా విచారించబడును.
మాగంటి లక్ష్మణ్‌కుమార్, కె.వి.ఎస్.సోమయాజి
న్యాయవాదులు, ఏలూరు. సెల్: 9885279889